చాకలి ఐలమ్మకు ఘన నివాళి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. దొరలకు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. - సాక్షి, నెట్‌వర్క్


ఎడపల్లిలో నివాళులు అర్పిస్తున్న నాయకులు


ముప్కాల్ మండలం కొత్తపల్లిలో..


రుద్రూర్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న రజక సంఘం సభ్యులు


ఆర్మూర్‌లో రజక ఐక్య వేదిక సంఘం సభ్యులు


ఆర్మూర్‌లో బీజేపీ నాయకులు


బోధన్‌లో..


నవీపేట మండలం నాళేశ్వర్‌లో..


కోటగిరిలో ..


సాలూరలో ఎంపీపీ బుద్దె సావిత్రి, నాయకులు


రామన్నపేట్‌లో..

క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేశారు. ఇదివరకు గల ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నారు. వీడీసీ అధ్యక్షుడు ఇట్టెడి గంగారెడ్డి, తిరుపతిగౌడ్, గడ్డి కార్తీక్, డేరా మోహన్ పాల్గొన్నారు.

'పసుపు బోర్డు జీవో కాపీని ప్రజల ముందుంచాలి'



మాక్లూర్: ఆర్మూర్‌లో పసుపు బోర్డు ఏర్పాటుకు సంబంధించిన జీవోను విడుదల చేసి ప్రజల ముందుంచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బోర్గాం(కె)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల రోజుల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ఆర్మూర్‌లో పసుపు బోర్డుకు భూమి పూజ చేస్తామంటూ బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మటం లేదన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు టి కృష్ణగౌడ్, సహాయకార్యదర్శి బన్నీ, శంకర్ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ఆదివారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. గోసికొండ అశోక్, శివరాజ్ కుమార్, కమలాకర్, సత్యనారాయణ గౌడ్, సుంకే శ్రీనివాస్, కొక్కర భూమన్న, సంయుక్త కార్యదర్శి కొంతం రాజు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులకు ప్రభుత్వం అందించిన గొర్రెలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం పంపిణీ చేశారు. 16 మందికి గొర్రెల యూనిట్లు అందించారు. జిల్లా మహిళా యాదవ సంఘం అధ్యక్షురాలు మంజుల యాదవ్, సర్పంచ్ అశోక్, పశు వైద్యాధికారి రాజశేఖర్‌రావు, బైకానీ మహేష్, అయ్యప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ సంఘం కార్యవర్గం ఎన్నిక



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ దేవాంగ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాంగ సంఘం అధ్యక్షుడిగా గుండెం రమేష్, ఉపాధ్యక్షులుగా విజయ్, గంగాధర్, కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా హన్మాండ్లు, సభ్యులు గా రమేశ్, భూమేశ్వర్, రాజేందర్, వేణు, దేవేందర్, శశి, ప్రశాంత్, సంతోష్, శ్రీనివాస్, ప్రతాప్, మధుకర్, దేవేందర్ ఎన్నికయ్యారు.

'రాజకీయంగా ఎదుర్కోవాలి'



ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చింపి వేసి చిల్లర రాజకీయం చేయడం సరికాదని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి అఖిల్ అన్నారు. పట్టణంలో ఆదివారం పట్టణ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సమావేశం నిర్వహించారు. వినయ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు చింపివేశారన్నారు. షేక్ పాషా, భావేష్, అబ్దుల్‌వాసి, ఇర్ఫాన్, ఆదిత్య, ముస్తాక్, అస్లాం పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన


పూజలు చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: వేల్పూర్ అయ్యప్ప ఆలయం వద్ద ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపనలో ఆదివారం రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రికి అర్చకులు, అయ్యప్ప స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు, మోహన్‌రెడ్డి, రేగుల్లరాములు, తీగెల రాధా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

బోధన్‌టౌన్: బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఆదివారం ప్రారంభించారు. ఈ నెల 26 వరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ చేయనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు వెల్లడించారు. ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో యువతకు డ్రైవింగ్ లైసెన్స్ అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండల అధ్యక్షుడు నర్సన్న, సంజీవ్, ఫ్లోర్ లీడర్ గంగారాం, ఎంపీటీసీ శివ, కౌన్సిలర్‌లు అశ్వక్, జావిద్, నాయకులు బుద్దె రాజేశ్వర్, లింగారెడ్డి, ఎస్‌ఆర్‌ఐ బాబా, లోకం శ్రీనివాస్, రవిశంకర్ గౌడ్, మహ్మద్, ప్రవీణ్ ఉన్నారు.


స్లాట్ బుకింగ్ పత్రాలను అందిస్తున్న నాయకులు

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘ సభ్యులు ఆదివారం మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతు తీర్మానం చేశారు. తీర్మానం కాపీని బీఆర్‌ఎస్ నాయకుడు గోవర్ధన్‌కు అందించారు.

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి..



ఆర్మూర్‌టౌన్: రానున్న ఎన్నికల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆర్మూర్ మండల గోత్రల సంఘం సభ్యులు తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మాన పత్రాన్ని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డికి అందజేశారు. కౌన్సెలర్ గంగమోహన్ చక్రు, బీఆర్‌ఎస్ నాయకులు పండిత్ పవన్, లింబాద్రిగౌడ్, గోత్రల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంచార జాతుల అభివృద్ధి బోర్డు ఏర్పాటుపై హర్షం

నవీపేట: కేంద్ర ప్రభుత్వం దేశంలోని సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడంపై సంచార జాతుల అభివృద్ధి మండలి జిల్లా అధ్యక్షుడు జాదవ శరత్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతుల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడాన్ని స్వాగతించారు.

సీఎస్ఐ చర్చిలో వుమెన్స్ సండే



బోధన్‌టౌన్: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివా రం వుమెన్స్ సండే నిర్వహించారు. ముందుగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. పాస్టర్ రెవరెండ్ ప్రభాకర్, రోజ్‌మేరి, సుమన, కవిత, జ్యోతిరాజ్, ఎడ్వర్డ్ ముల్లర్, సందీప్, పుష్పరాజ్, దాస్ పాల్గొన్నారు.

మినీ అంగన్‌వాడీలు సమ్మె చేయడం లేదు


సమ్మె చేయటం లేదని జిల్లా అధికారికి వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

మాక్లూర్: ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్‌వాడీ ఉపాధ్యాయులను మెయిన్ అగన్‌వాడీలుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటాన్ని హర్షిస్తున్నట్లు అంగన్‌వాడీల బీఆర్‌టీయూ అనుబంధ సంఘం మండల అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. దీంతో తాము సమ్మెలో పాల్గొనటం లేదన్నారు. తాము సమ్మెకు వెళ్లడం లేదని అధికారికి లేఖ అందజేశామన్నారు.

'ఎమ్మెల్యేను బద్నాం చేయడానికే ఆరోపణలు'

బోధన్‌టౌన్: బోధన్‌లో మరోసారి గెలవడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్యే షకీల్‌పై కాంగ్రెస్, బీజేపీ నాయకులు లేని ఆరోపణలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఎస్‌ఆర్‌ఐ బాబా అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేను బద్నాం చేయడానికే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పట్టణంలో నమోదు అవుతున్న బోగస్ ఓట్లలో మైనారిటీలే ఉన్నాయని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, బీజేపీ నాయకులు అనడం సరి కాదన్నారు. కౌన్సిలర్ జావిద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



రుద్రూర్: వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం బాన్సువాడ నియోజక వర్గ పార్టీ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, విండో చైర్మన్ బద్దం సంజీవరెడ్డి, పత్తి లక్ష్మణ్, తోట్ల గంగారాం, పత్తి రాము, గొర్ల కిశోర్, బుర్కా మారుతి, సుభాని, జమీల్, కలీం తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన వివిధ యువజన సంఘాల సభ్యులు 35 మంది ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి, పడిగెల ప్రవీణ్, మనోహర్ రెడ్డి, బద్దం రవి ఉన్నారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

పెర్కిట్(ఆర్మూర్): రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన ఆలూర్ మండల కేంద్రానికి చెందిన వేల్పూర్ శ్రీనివాస్‌ను ఆదివారం గ్రామంలో మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ, స్పార్ట్ యూత్ అసోసియేషన్, వీడీసీ ఆధ్వర్యంలో సన్మానించారు. బాల్కొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న వేల్పూర్ శ్రీనివాస్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందారు. అలాగే గత సంవత్సరం సైన్యంలోకి ఎంపికైన గ్రామానికి చెందిన రిషిత్‌ను సన్మానించారు. సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, ఎంపీటీసీ మర్కంటి మల్లేష్, వీడీసీ చైర్మన్ బార్ల గణపతి, మా ఊరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నారా గౌడ్, స్పార్ట్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌కు..


వింధ్యను సన్మానిస్తున్న పట్వారి తులసికుమార్

ఆర్మూర్‌టౌన్: నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి మెడిసిన్‌లో సీటు సాధించిన ఆర్మూర్ పట్టణానికి చెందిన వింధ్యను సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ ఆదివారం సన్మానించారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన నర్సయ్య, లావణ్య దంపతుల కూతురు వింధ్య నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి జగిత్యాల జిల్లా మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. సందీప్, ఫారూఖ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

వర్ని: మండలంలోని శంకోరా గ్రామంలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన రాము, బన్సీలాల్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా రూ.ఐదు వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎలమంచిలి శ్రీనివాసరావు, కునిపూర్ రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ సింగ్, ఎక్బాల్, గంగప్ప, గజ్జల సాయిలు, రాంబాబు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

కమ్మర్‌పల్లి: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం బీజేపీ నాయకులు కమ్మర్‌పల్లిలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. చింత ప్రవీణ్‌కుమార్, చింత హన్మంతు, గంగాధర్, గాండ్ల శ్రీను, మంగళి రమేష్ పాల్గొన్నారు.

బోనాలతో నిరసన



నిజామాబాద్‌అర్బన్ : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఆదివారం బోనాలతో నిరసన తెలిపారు. పాత కలెక్టరేట్ నుంచి ధర్నా చౌక్ వరకు బోనాలతో వెళ్లారు. ప్రభుత్వం స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

మర్కజ్ కమిటీ అధ్యక్షుడిగా షాహిద్


షాహిద్

బాల్కొండ: బాల్కొండలోని ముస్లిం మర్కజ్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ షామిద్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక మసీద్ వద్ద ఎన్నికలను నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. షేక్ షాహిద్ తన సమీప ప్రత్యర్థి ఇప్తాకరొద్దీన్‌పై 10 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా సలాఉద్దీన్, కార్యదర్శిగా సోహెల్, సంయుక్త కార్యదర్శిగా శంషుద్దీన్, కోశాధికారిగా షోయాబ్ ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న దీక్షలు

బోధన్‌టౌన్: నిజాం చెక్కర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కార్మికులను కాపాడాలని డిమాండ్ చేస్తు చేపట్టిన దీక్ష ఆదివారం 37 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కార్మికులు నాగేశ్వర్ రావు, రమేష్ కూర్చున్నారు. నయీమొద్దీన్, అన్వర్ మియా, షేక్ మోహినొద్దీన్, వికారొద్దీన్, శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

ప్రభుత్వ పనుల పరిశీలన

సిరికొండ : మండలంలోని పోత్నూర్‌లో కేంద్ర సెక్రటేరియట్ సెక్షన్ అధికారులు ఆదివారం పర్యటించారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డులను పరిశీలించారు. సర్పంచ్ మంజుల వారికి వాటి పనితీరును, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు.

కరపత్రాల ఆవిష్కరణ



బోధన్‌టౌన్: బోధన్‌లోని గ్రంథాలయంలో ఆదివారం ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ.. సుదీర్ఘ చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. జాతీయ మహాసభలు ఈ నెల 28 నుంచి అక్టోబర్ 1 వరకు బీహార్‌లో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు నవీద్, శాయం ప్రసాద్, మహేష్, ప్రియలత ఉన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	జవాన్(తెలుగు) - 09.50, 10.10 జవాన్(హిందీ)- 4.00
స్క్రీన్-2 -	మిస్ శెట్టి మిసటర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 -	ఖుషి - 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-4 -	జైలర్(తెలుగు)- 11.00, 2.35, జవాన్(హిందీ)- 6.10, 9.45

గుడిసెలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి : నగరంలోని దక్షిణ మండల పరిధిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను తొలగించి, అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీని, స్థలాలను సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 335లో గల 25 గుంటల ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెజుగం సుజాత, కటారి రాములు, నల్వాల నర్సయ్య, ధ్యారంగుల కృష్ణ, షేక్ అబ్దుల్, లావణ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.


తొలగించిన గుడిసెలను పరిశీలిస్తున్న నేతలు

విజయ్ స్కూల్‌లో మాతృమూర్తుల సమావేశం


సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల మాతృమూర్తులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో ఆదివారం మాతృమూర్తుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి విజయ్ విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ అమృతలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, చదువుపై ఆసక్తి పెంచడానికి తల్లితండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం కవిత దివాకర్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.